క్లుప్తంగా

నేడు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం

హుజూర్‌నగర్‌ : పట్టణంలోని మిర్యాలగూడ రోడ్‌లో గల విద్యుత్‌ టవర్‌ను మార్చుతున్నందున సోమవారం పట్టణంలో విద్యుత్‌ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్‌ ఏఈ రాంప్రసాద్‌ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డు, చింతల బజార్‌, సీతారాంనగర్‌ ప్రాంతాలలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేయనున్నట్లు, అందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్‌కు సన్మానం



రామారావును సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు

కోదాడరూరల్‌ : పట్టణ పరిధిలోని కొమరబండకు చెందిన వంగవీటి రామారావు జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను ఆర్యవైశ్య సంఘం నాయకులు, కాంగ్రెస్‌ పట్టణ ఉపాధ్యక్షుడు గరిణె శ్రీధర్‌ ఆధ్వర్యంలో ఆదివారం కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో రాయపూడి వెంకటనారాయణ, యాదా సుధాకర్‌, ఇమ్మడి సతీష్‌, ఓరుగంటి పాండు, కొండ్ల రవికుమార్‌, వెంపటి ప్రసాద్‌, సాయి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

35వవార్డు కాంగ్రెస్‌ కమిటీ ఆధ్వర్యంలో..

పట్టణంలోని 35వవార్డు కాంగ్రెస్‌ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన వంగవీటి రామారావును ఆయన నివాసంలో సన్మానించారు. కార్యక్రమంలో వెంకటేష్‌, దాస్‌, పిడతల శ్రీను, ప్రవీణ్‌, రామ్మోహన్‌, సురేష్‌ ఉన్నారు.

'ముత్తూట్‌' ఫౌండేషన్‌ సేవలు అభినందనీయం



ఆర్థికసాయం అందజేస్తున్న మున్సిపల్‌ వైస్‌చైర్మన్‌ సంపత్‌రెడ్డి

హుజూర్‌నగర్‌ : ముత్తూట్‌ గోల్డ్‌ ఫౌండేషన్‌ (ఎంజీఎఫ్‌) వారి సామాజిక సేవలు అభినందనీయమని మున్సిపల్‌ వైస్‌చైర్మన్‌ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 3వ వార్డుకు చెందిన తండ్రి కొడుకులు కణితి నాగచారి, లక్ష్మణచారి అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఎంజీఎఫ్‌ పెన్షను స్కీమ్‌ నుంచి ప్రతినెలా రూ.3వేల ఆర్థికసాయాన్ని ఎంజీఎఫ్‌ బీఎం నరేష్‌తో కలిసి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గంజి శివ, ఎస్‌.వెంకటరెడ్డి, జి.రాధిక, వీఎస్‌ఎన్‌ చార్యులు ఉన్నారు.

నిత్యావసర ధరలను తగ్గించాలి

నడిగూడెం : రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలను ప్రభుత్వం తగ్గించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు డిమాండ్‌ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 28న నిర్వహించే కలెక్టరేట్‌ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు మల్లెల వెంకన్న, నాయకులు వల్లెపు శ్రీనివాస్‌, గుంజ మురళి, నాగరాజు, సుభాని పాల్గొన్నారు.

ఆదుకోవాలని వినతి

మునగాల : మండల కేంద్రానికి చెందిన లంజేపల్లి సైదులు ఈనెల 9న గ్రామంలో విద్యుత్‌ స్తంభాలకు వీధిదీపాలు అ మర్చుతుండగా విద్యుదాఘాతానికి గురై కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. అతడికి చికిత్స చే యించుకునే స్థోమత లేకపోవడంతో భార్య మహేశ్వరి ఆదివారం బరాఖత్‌గూడెం వచ్చిన ఎమ్మెల్యే పద్మావతిని కలిసి తన గోడును చెప్పింది. అందుకు ఎమ్మెల్యే స్పందించి ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు మహేశ్వరి తెలిపింది.

ఐద్వా మహాసభలను విజయవంతం చేయాలి

గరిడేపల్లి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈనెల 21, 22, 23తేదీల్లో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాలుగో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి అన్నారు. ఆదివారం మండలంలోని కీతవారిగూడెం మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో భూతం సరిత, పాలెల్లి వీరమ్మ, జుట్టుకొండ కళమ్మ, బొల్లెపల్లి రాములమ్మ, ఆవుల సైదమ్మ, ఆవుల సరోజన, ఆవుల వెంకమ్మ, ఉమా పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెం ఆవాస గ్రామమైన వెంకటాయపాలెం గ్రామస్తులు ఆసరా పింఛన్లు, రేషన్‌ బియ్యం నెలనెలా తీసుకునేందుకు రఘునాథపాలెం రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోనే పింఛన్‌, బియ్యం అందజేయాలని వెంకటాయపాలెం గ్రామస్తులు ఆదివారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

- నియోజకవర్గానికి రూ.25కోట్ల నిధులు మంజూరు
- బీటీగా మారనున్న మట్టిరోడ్లు



బీటీరోడ్డుగా మారనున్న కామాక్షికుంటతండా నుంచి చెన్నాయిపాలెం దారి



బీటీరోడ్డుగా మారనున్న బక్కమంతులగూడెం నుంచి అల్లిపురం దారి

హుజూర్‌నగర్‌ : హుజూర్‌నగర్‌ నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టనుంది. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు వెళ్లే మట్టిరోడ్లను బీటీ రోడ్లుగా మార్చేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రూ.25 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఈ నిధులతో సుమారు 23.90కిలోమీటర్లు మేర అంతర్గత రోడ్లు బీటీరోడ్లుగా మారనున్నాయి. ఈ రోడ్లను రాష్ట్ర పంచాయతీరాజ్‌ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్నారు. దీంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

మంత్రి చొరవతో..

నియోజకవర్గంలో అంతంత మాత్రంగా ఉన్న గ్రామీణ అంతర్గత రహదారులు ఇటీవల కురిసిన భారీవర్షాలకు, వరదలకు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో ఆయా రోడ్లపై ప్రయాణం సాగించాలంటే ప్రాణసంకటంగా మారింది. ఈ నేపథ్యంలో ఆయా రోడ్ల దుస్థితిని స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు మంత్రి ఉత్తమ్‌కు వివరించారు. అందుకు స్పందించిన మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులతో పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. దీంతో అధికారులు ఆయా రోడ్లను బీటీరోడ్లుగా మార్చేందుకు అంచనాలు రూపొందించారు. అనంతరం మంత్రి నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు.

రూ.25కోట్లతో 29.90కిలోమీటర్ల మేర బీటీ నిర్మాణం..

నియోజకవర్గ పరిధిలో రూ.25కోట్లతో 29.90కిలోమీటర్ల మేర నూతనంగా బీటీరోడ్లు నిర్మిచనున్నారు. వాటిలో గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి శ్మశాన వాటిక నుంచి బొలిశెట్టిగూడెం మీదుగా కొనాయిగూడెం వరకు 7కిలోమీటర్ల మేర బీటీరోడ్డుకు రూ.7.20కోట్లు, గరిడేపల్లి నుంచి సీతారాంతండా వరకు 5కిలోమీటర్లకు గాను రూ.5.10కోట్లు, నేరేడుచర్ల మండలం దిర్శించర్ల నుంచి ముత్యాలమ్మకుంట మీదుగా చిట్టివారిగూడెం వరకు 2.90కిలో మీటర్లకు గాను రూ.3.20కోట్లు, మఠంపల్లి మండలం కామాక్షి కుంటతండా నుంచి చెన్నాయిపాలెం వరకు 2కిలోమీటర్లు రూ.2.20కోట్లు, బక్కమంతులగూడెం నుంచి అల్లిపురం వరకు 3కిలోమీటర్లకుగాను రూ.3.10 కోట్లు, చౌటపల్లి నుంచి అల్లిపురం వరకు 4కిలోమీటర్లకుగాను రూ.4.20కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

డొంకదారులు బీటీగా మారనున్నాయి



మంత్రి ఉత్తమ్‌ సహకారంతో గ్రామాల మధ్య ఉన్న డొంకరోడ్లు బీటీ రోడ్లుగా మారనున్నాయి. నూతనంగా ఈరోడ్ల నిర్మాణంతో గ్రామీణ రహదారుల రూపురేఖలు మారనున్నాయి. గ్రామాల మధ్య ఉన్న డొంకరోడ్లతో ఇన్నాళ్లు ఇక్కట్లు పడుతూ రాకపోకలు సాగించాం. ఇక సులభతరం కానున్నాయి. ప్రయాణికుల ఇబ్బందులు పూర్తిగా తొలగిపోనున్నాయి. మంత్రి ఉత్తమ్‌కు నియోజకవర్గ ప్రజలు ఎంతో రుణపడి ఉన్నారు.

– బాణోతు తులసీరామ్‌నాయక్‌, చెన్నాయిపాలెం, మఠంపల్లి మండలం

భగవద్గీత జ్ఞానాన్ని తెలుపుతుంది



భగవద్గీత, అనుబంధ గ్రంథాలను పరిచయం చేస్తున్న కమిటీ సభ్యులు

హుజూర్‌నగర్‌ : ప్రపంచంలో ఏమతం లేని కాలంలో భగవద్గీత ప్రజలకు జ్ఞానం తెలియజేసిందని త్రైతసిద్ధాంతం–ప్రబోధ సేవాసమితి, హిందూ జ్ఞానవేదిక కోదాడ, హుజూర్‌నగర్‌ కమిటీ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పట్టణంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, వంద అనుబంధ గ్రంథాల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సృష్టిలో ప్రథమ దైవగ్రంథం భగవద్గీత అని అందరూ తెలుసుకోవాలన్నారు. రానురాను అధర్మాలు పెరిగిపోయి భగవద్గీత జ్ఞానాన్ని మరిచిపోయారని తెలిపారు. గీతలో ఉన్న ధర్మాలను ప్రతిఒక్కరూ ఆచరించాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎం.శైలజ, వి.మహేష్‌, విజయ, వీరన్న, నరసింహారావు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీకంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే పద్మావతికి గ్రామ గౌడ సంఘం నాయకులు ఆదివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గతంలో దేవాలయ నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలం వివాదాస్పదం కావడంతో సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించి తమకు న్యాయం చేయాలిన ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో మండవ రంజిత్‌, మండవ రాములుగౌడ్‌, వెంకన్న, శ్రీను, సత్యనారాయణ, ఎల్లయ్య, రాములు ఉన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

నేరేడుచర్ల : పట్టణంలోనూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ.. అయ్యప్ప మాలధారణ భక్తులకు రెండు నెలల పాటు అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి, గురుస్వాములు చిన్నపల్లి శ్రీనివాస్‌, ఐలా శ్రీనివాస్‌, వెంకటేశ్వర్లు, యడవల్లి సత్యనారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీను, సతీష్‌, సురేష్‌, మల్లేశ్వరరావు, వీరస్వామి, కనకారెడ్డి, శ్రీకాంత్‌, అయ్యప్పస్వాములు తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



చిలుకూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి



అనంతగిరి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

- ఎమ్మెల్యే పద్మావతి

మునగాల : ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఎన్‌.పద్మావతి అన్నారు. ఆదివారం మండలంలోని బరాఖత్‌గూడెం శివారులో మునగాల పీఏసీఎస్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. కార్యక్రమంలో కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్‌, తహసీల్దార్‌ వి.ఆంజనేయులు, పీఏసీఎస్‌ చైర్మన్‌ కందిబండ సత్యనారాయణ, మాజీ చైర్మన్లు, డి.స్టాలిన్‌రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్‌, సొసైటీ సీఈఓ బసవయ్య, మండల వ్యవసాయాధికారి బుంగా రాజు, కాంగ్రెస్‌ నాయకులు కొప్పుల జైపాల్‌రెడ్డి, కాలే సామియేలు, ఓరుగంటి రవి, కొలిశెట్టి బుచ్చిపాపయ్య సీపీఎం నాయకులు దేవరం వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

చిలుకూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్‌ ధ్రువకుమార్‌, ఎంపీడీఓ గిరిబాబు, ఏఓ శ్రీధర్‌, ఏపీఎం నర్సయ్య, ఆర్‌ఐలు సీతయ్య, శ్వేత, ఐకేపీ సీసీలు గురుమూర్తి, స్వరూప, కాంగ్రెస్‌ నాయకులు, మండల సమాఖ్య సిబ్బంది, వీబీకేలు, రైతులు పాల్గొన్నారు.

కోదాడరూరల్‌ : రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిమిర్యాల పీఏసీఎస్‌ పరిధిలోని నల్లబండగూడెం, కోదాడ పీఏసీఎస్‌ పరిధిలోని తమ్మరలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఆర్డీఓ సూర్యనారాయణ, ఏడీఏ యల్లయ్య, పీఏసీఎస్‌ చైర్మన్‌లు కొత్త రఘుపతి, శ్రీనివాసరెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, కొత్త గుర్వయ్య, వెంకటయ్య, నరేష్‌ ఉన్నారు.

అనంతగిరి : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల సమాఖ్య, పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతర ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్‌ కె.హిమబిందు, ఎంపీడీఓ షేక్‌ సల్మా, ఏడీఏ యల్లయ్య, పీఏసీఎస్‌ చైర్మన్‌ డేగ బాబు, ఏఓ సతీష్‌, ఏపీఎం లక్ష్మి, బుర్ర పుల్లారెడ్డి, ముస్కు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, గుర్రం వెంకటరెడ్డి, డేగ కొండయ్య, ఈదుల కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్‌ ప్రభుత్వం

- బీఆర్‌ఎస్‌ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్‌



మునగాల : ధర్నాలో మాట్లాడుతున్న బడుగుల లింగయ్యయాదవ్‌

మునగాల : కాంగ్రెస్‌ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, వానాకాలంలో రైతాంగానికి ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులు ఇప్పటి వరకు ఇవ్వకుండా రైతాంగాన్ని మోసం చేస్తుందని బీఆర్‌ఎస్‌ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్‌ ధ్వజమెత్తారు. వానాకాలం రెతు భరోసా నిధులు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ ఆదివారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. వానాకాలం సాగు ప్రారంభించినప్పటి నుంచి నిధులు విడుదల చేస్తామని కాలయాపన చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ నిధులు విడుదల చేయకపోవడం దారుణమన్నారు. శనివారం స్వయాన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసా విడుదలకు నిధులు లేవని తేల్చి చెప్పారని అన్నారు. రైతాంగం వానాకాలం సాగు కోసం అప్పులు తెచ్చి సాగుచేశారని, రైతు భరోసా విడుదల చేయకపోవడంతో అయోమయంలో పడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందులను గుర్తించి తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్‌ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్‌, పార్టీ మండల నాయకులు తొగరు రమేష్‌, సుంకర అజయ్‌కుమార్‌, కందిబండ సత్యనారాయణ, ఎలక వెంకటరెడ్డి, గోపిరెడ్డి నాగిరెడ్డి, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్‌ ప్రభుత్వం

హుజూర్‌నగర్‌ : రాష్ట్రంలోని రైతులను కాంగ్రెస్‌ ప్రభుత్వం మోసం చేస్తుందని బీఆర్‌ఎస్‌ నాయకులు ఆరోపించారు. రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేయనందుకు నిరసనగా ఆదివారం పట్టణంలో బీఆర్‌ఎస్‌ ఆధ్వర్యంలో రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్‌ మాజీ వైస్‌ చైర్మన్‌ జక్కుల నాగేశ్వరరావు, బీఆర్‌ఎస్‌ పట్టణ ప్రధాన కార్యదర్శి బి.అమర్‌గౌడ్‌, నాయకులు డాక్టర్‌ కేఎల్‌ఎన్‌ రెడ్డి, అబ్దుల్‌నబి, పి.ఉపేందర్‌, సీహెచ్‌.రాజారావు, అన్నెం కొండారెడ్డి, ధనమూర్తి, పల్లె నాగిరెడ్డి, గల్లా సైదులు, రాంబాబు పాల్గొన్నారు.

రైతు భరోసా ఇవ్వాలని బీఆర్‌ఎస్‌ ధర్నా

కోదాడ : అధికారంలోకి రాగానే రైతులకు రైతు భరోసా ఇస్తానని కాంగ్రెస్‌ ఎన్నికల్లో చెప్పి మోసం చేసిందని, వెంటనే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్‌ చేస్తూ బీఆర్‌ఎస్‌ నాయకులు ఆదివారం పట్టణంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె.నయీం మాట్లాడుతూ.. రైతు వ్యతిరేక కాంగ్రెస్‌ ప్రభుత్వానికి పాలించే అర్హత లేదన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలుకూరులో రాస్తారోకో

చిలుకూరు : కాంగ్రెస్‌ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్‌ సెంటర్‌లో బీఆర్‌ఎస్‌ నాయకులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రైతులకు ఎకరానికి రూ.10వేలు ఇస్తామని చెప్పి నేటి వరకు డబ్బులు జమచేయలేదన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అక్కినపల్లి జానకీరామాచారి, అంబాల రాంబాబు, మాజీ ఎంపీపీ దొడ్డా సురేష్‌బాబు, మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీనాయక్‌, నాయకులు తాళ్లూరి శ్రీను, మాదారపు శ్రీను, నర్సయ్య, జానిమియా, దావూద్‌, రఫీ, రాజు, నాయకులు పాల్గొన్నారు.

'రైతు భరోసా' తక్షణమే అమలు చేయాలి

నడిగూడెం : రైతులకు తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్షాకాలంలో ఇవ్వాల్సిన పెట్టుబడి సాయం రైతు భరోసా ఇప్పటికీ ఇవ్వకపోవడం ప్రభుత్వ చేతగానితనమేనని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మార్తి ఉపేందర్‌, పార్టీ నాయకులు గార్లపాటి శ్రీనివాసరెడ్డి, అనంతుల ఆంజనేయులు, అనంతుల మహేష్‌, బోనగిరి ఉపేందర్‌, కాసాని సతీష్‌, పోలంపల్లి వెంకటేశ్వర్లు, బడేటి శ్రీను, నూకపంగు ఈదయ్య, దున్నా రవి, యాతాకుల వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో సీఎం దిష్టిబొమ్మ దహనం

నేరేడుచర్ల : రైతు భరోసా నిధులు విడుదలపై కాంగ్రెస్‌ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య దోరణిపై బీఆర్‌ఎస్‌ శ్రేణులు ఆదివారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనంచేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్‌ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ గ్రంథాలయ చైర్మన్‌ మార్కెండేయ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యల్లబోయిన లింగయ్య, రాపోలు నవీన్‌, నాగరాజు, బుచ్చిరెడ్డి, సుందరయ్య, శ్రీనునాయక్‌, భిక్షారెడ్డి, భరత్‌, జక్కయ్య, శ్రీను, సైదిరెడ్డి, శేఖర్‌, లచ్చిరెడ్డి, నాగార్జున తదితరులున్నారు.

పాలకవీడు : వానాకాలం సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా సాయం కాంగ్రెస్‌ ప్రభుత్వ అందించకపోవడాన్ని నిరసిస్తూ ఆదివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్‌ నాయకులు, రైతులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, నాయకులు పీఏసీఎస్‌ చైర్మన్‌ యరడ్ల సత్యనారాయణరెడ్డి, పసుపులేటి సైదులు, పెద్దారపు లక్ష్మీనారాయణ, రాగిరెడ్డి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఎగవేతపై కాంగ్రెస్‌ ప్రభుత్వ తీరుకు నిరసనగా బీఆర్‌ఎస్‌ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్‌ మాట్లాడారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌ ప్రభుత్వ తీరును ఖండించాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్‌ చైర్మన్‌ వీరంరెడ్డి శంభిరెడ్డి, మాజీ వైస్‌ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల, వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు కీత జ్యోతిరామారావు, మాజీ సర్పంచ్‌లు కర్నాటి నాగిరెడ్డి, మీసాల వెంకన్న, అధికార ప్రతినిధి రామ్‌ సైదులు, శోభన్‌బాబు, ఇస్మాక్‌, కడియం వెంకట్‌రెడ్డి, అంజి, వెంకటేశ్వర్లు, విజయ్‌, సైదులు, రాజమౌళి, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా ఇవ్వలేని ప్రభుత్వం గద్దెదిగాలి

మోతె : రైతు భరోసా ఇవ్వలేని కాంగ్రెస్‌ ప్రభుత్వం గద్దెదిగాలని బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు శీలం సైదులు డిమాండ్‌ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిలో పార్టీ నాయకులు రాస్తారోకో చేపట్టారు. అనంతరం సీఎం రేవంతరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మండల నాయకులు మద్ది మధుసూదన్‌రెడ్డి, నూకల శ్రీనివాసరెడ్డి, జిల్లపెల్లి ముత్తయ్య, పగడాల వెంకటరెడ్డి, జానిపాషా, రంగయ్య, నరేష్‌, కోటేష్‌, తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి : మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్‌ఎస్‌ నాయకులు ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు నల్లా భూపాల్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్‌, పి.వీరయ్య, మన్నె హరీష్‌, వెంకటేశ్వర్లు, బోస్‌, సత్యనారాయణ, బాణోతు ప్రసాద్‌, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ ఆదివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్‌ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, గ్రామ అధ్యక్షుడు రామచంద్రయ్య, డీసీసీబీ డైరెక్టర్‌ కొమ్ము కరుణాసైదులు, మాజీ ఎంపీటీసీ సైదమ్మ, నాగయ్యయాదవ్‌, కోటానాయక్‌, శ్రీనివాసరెడ్డి, రంజాన్‌, రంగానాయక్‌, సైదానాయక్‌, మామిడి శ్రీను, బేత వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు



హుజూర్‌నగర్‌ : రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న నాయకులు



కోదాడ : ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు



మఠంపల్లిలో రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు



అనంతగిరి : రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



చిలుకూరులో..



నడిగూడెంలో..



మోతెలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

గరిడేపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1993–1994లో పదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం స్థానికంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకున్నారు. వారు 30ఏళ్ల తర్వాత కలుసుకుని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు తమ కష్టసుఖాలను పంచుకున్నారు. అనంతరం నాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ పానుగోతు చత్రునాయక్‌, పూర్వ ఉపాధ్యాయులు పిన్నపురెడ్డి చంద్రారెడ్డి, నలబోలు వెంకటరెడ్డి, సకినాల వెంకయ్య, అలుగుబెల్లి కృష్ణారెడ్డి, కొండ భిక్షపతి, కంచనపల్లి నాగేశ్వరరావు, చారి, రంగారెడ్డి, అమృతారెడ్డి, వెంకట్‌లక్ష్మి, మాజీ విద్యా కమిటీ చైర్మన్‌ పాలిశెట్టి అంజయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

గీత పనివారల సంఘం ఆవిర్భావ దినోత్సవం



హుజూర్‌నగర్‌ : మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బాబు

చిలుకూరు : మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం గీత పనివారల సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడారు. అనంతరం సంఘం నాయకులు పలువురిని సన్మానించారు. అంతకు ముందు గీత పనివారల సంఘం వ్యవస్థాపకుడు బొమ్మగాని ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా కోటయ్య, జిల్లా, దొంతగాని రాములుగౌడ్‌, బూర అంజనేయులు, నాగేశ్వరరావు, అచ్చయ్య, నాగయ్య, సైదులు, నాయకులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌ : గీత వృత్తిదారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని గీత పనివారల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పాలకూరి బాబు అన్నారు. ఆదివారం పట్టణంలో గీత పనివారల సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్‌ నాయకుడు బెల్లంకొండ చిరంజీవి సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం బాబు మాట్లాడుతూ.. 67ఏళ్లుగా ఈ సంఘం గీత కార్మికులకు ఎన్నో హక్కులను సాధించి పెట్టిందన్నారు. గీత వృత్తికి రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బి.వెంకటేశ్వర్లు, వి.కృష్ణ, ఎస్‌.రామ్మూర్తి, బి.మల్లయ్య, బి.సత్యనారాయణ, సీహెచ్‌.సైదులు, సత్యనారాయణ, నరసింహారావు, గోవింద్‌, చిన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ధర్మభిక్షం స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి

నేరేడుచర్ల : మాజీ ఎంపీ దివంగత బొమ్మగాని ధర్మభిక్షం స్ఫూర్తితో ముందుకెళ్లాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గీత పనివారల సంఘం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ముత్యాల భాస్కర్‌, గోవింద్‌, లింగయ్య, శ్రీనివాస్‌, శ్రీను తదితరులున్నారు.